# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ సంపుటి : 1 సంచిక : 07 శుక్రవారం 16- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3


# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

మిగతా 2లో



- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సిఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- వైరా సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్15 **మనవెలుగు**

రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలఅని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని..



## సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం

- సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరణ
- బాగోతం బయటపడుతుందనే డిపిఆర్ ఇవ్వలేదు
- ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్
- పదేళ్లు అధికారంలో ఉన్నా కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు
- సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్ రెడ్డి

2లో

## కెటిఆర్..మీ నాయన నేర్పిన సంస్కారం ఇదేనా?

బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్స్ చేసుకోవాలా

గత పదేళ్లుగా క్లబ్బులు, పబ్బుల కల్చర్ ప్రోత్సహించారు

తోణం మహిళలకు క్షమాపణలు చెప్పాలన్న సీతక్క



2లో

## విజయవాడలో గవర్నర్ ఎట్ హోమ్

హాజరైన సిఎం, డిప్యూటి సిఎం



2లో

## ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్



2లో

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం


- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



2లో

## సిఎం స్థాయికి తగ్గట్లుగా రేవంత్ ప్రవర్తించడం లేదు

విమర్శలను తిప్పికొట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

## నగరంలో దంచికొట్టిన వర్షం

- రోడ్లన్నీ జలమయంతో వాహనాదరుల ఇబ్బందులు
- మరో రెండు రోజులు వర్షాలు తప్పవన్న వాతావరణశాఖ

## ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ పాలన




- పార్టీ నాయకత్వం అంతా ప్రజల్లోనే ఉంది
- కెసిఆర్ ఏనాడూ ప్రజల్లోకి రాలేదు
- అందుకే ఓడించి ఇంట్లో కూర్చో బెట్టారు
- అధికార పార్టీలో నేతలు చేరడం సర్వసాధారణం
- దీనిని మొదలు పెటట్ఇందే కెసిఆర్
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

(మొదటి పేజి (తరువాయి)

చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూలై 18న రుణమాఫీ ప్రారంభం కాగా మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. రెండో విడతలో 6లక్షల40 వేల



823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు విడతల్లో కలిసి మొత్తం 12 వేల 224 కోట్లు జమ చేశారు. ఇవాళ మూడో విడత లక్షన్నర నుంచి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. మూడు విడుతల్లో కలిసి 31 వేల కోట్లు రుణమాఫీ చేసింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ఇచ్చినమాట నిలబెట్టు కున్నామని అన్నారు. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా. ఖమ్మం జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకే ఈ ప్రాంతానికి వచ్చా. 2026 పంద్రాగస్టు లోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఖమ్మం జిల్లాలోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

## ప్రజా సంపద దుర్వినియోగాన్ని సహించం

(మొదటి పేజి (తరువాయి)

వ్యూహంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరు.. పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసే క్యాంటీన్లకు ఎన్టీఆర్ పేరు పెట్టామని పవన్ కల్యాణ్ వివరించారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందాన్ని స్వీకరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా క్షీణించాయన్నారు. శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందుకే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఆడపిల్లలు, సగటు ప్రజల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు. ఇదే విషయం కలెక్టర్, ఎస్పీల సదస్సులోనూ స్పష్టం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయిందని విమర్శించారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు పైపులు వేసి మంచి నీటి వసతి ఏర్పాటు చేయలేదన్నారు. ఃాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటే గత ప్రభుత్వం ఋషికొండ ప్యాలెస్ లాంటి విలాస భవనాలను నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## విజయవాడలో గవర్నర్ ఎట్ హోమ్

విజయవాడ,ఆగస్ట్15 పంద్రాగస్టు సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం స్థాయికి తగ్గట్లుగా రేవంత్ ప్రవర్తించడం లేదు

హైదరాబాద్,ఆగస్ట్15 సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి తనపై చేసిన విమర్శలను హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తిప్పికొట్టారు. దేవుళ్లపై ఒట్టు పెట్టుకొని మాట మీద నిలబడక పోగా.. నిస్సిగ్గుగా భారాస, నాపై విమర్శలు చేస్తున్నారు. సోనియాగాంధీ పుట్టిన రోజు కానుగా డిసెంబరు 9 నాటికి రూ.40వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పారు. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికలకు ముందు మరో నాటకానికి తెరలేపారు.

సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే అతని లక్షణం. మేము మొదటి దఫాలో రూ.లక్ష రుణమాఫీ చేస్తేనే 35లక్షల మంది రైతులకు రూ.17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటారా? రూ.17,869 కోట్లు మాత్రమే అవుతాయా? ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోయింది. మీరు దగా చేశారన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి?. రేవంత్‌రెడ్డి ఏ దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పారో ఆ దేవుళ్లందరి వద్దకు స్వయంగా నేనే వెళ్తా. ఆయన చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ప్రార్థిస్తా' అని హరీశ్‌రావు తెలిపారు

## సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం



భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15 సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం



గుడివాడ,ఆగస్ట్15 ఐదేళ్ళ వైసీపీ పాలనలో సామాన్యుడు ఎన్నో కష్టాలు పడ్డాడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొనా ్నరు. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెడితే ఎంతో మానసిక ఆనందం కలుగుతుం దన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిందన్నారు. గుడివాడకు టీడీపీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంద న్నారు. జగన్ దుర్మార్గపు ఆలోచనలు, అసమర్థత కారణంగా అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పున:ప్రారంభిం చాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేద ప్రజల ఆకలి కష్టాలను తీర్చే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. గుడివాడలో అన్నక్యాంటీన్లను ప్రా రంభించిన తర్వాత జరిగిన సమా వేశంలో చంద్రబాబు మాట్లా డుతూ.. గుడివాడలో మూ డు అన్న క్యాంటీన్లను ఏర్పా టుచే స్తున్నామన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియో జకవర్గం గుడివా డని చంద్రబాబు గుర్తుచేశారు. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్న పూ ర్ణగా డొక్కా సీతమ్మ పేర్గాం చారన్నారు. సీఎంగా ప్రమాణస్వీ ారం చేసిన తరువాత తిరుమల వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు తెలిపారు.




అరకొర సంపా దనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నా రు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు పెట్టామని.. వీటికోసం రూ.130 కోట్లు ఖర్చుచేశా మన్నారు. 4 కోట్ల 60 లక్షల మందికి భోజనం పెట్టామ న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభిం చిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి సీఎం జగన్ మూసివేశారని.. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసివేయొద్దని చెప్పినా పట్టించు కోలేదన్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఖర్చుచేసి పెట్టకపోయినా.. అన్నదా నానికి ఎంతో మంది దాతలు ముందుకొస్తారని, అలాంటివారికి అవకా శం ఇచ్చి ప్రభుత్వంపై భారం పడకుండా క్యాం టీన్లను నిర్వహించాలని చెప్పినా వినలేదన్నారు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేస్తా మన్నారు

అన్న క్యాంటీన్ల కోసం ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని.. పేదప్రజలకు అన్నం పెడితే పెత్తందారీ ఎలా అవుతారంటూ చంద్రబాబు ప్రశ్నించారు.

## నగరంలో దంచికొట్టిన వర్షం

హైదరాబాద్,ఆగస్ట్15 నగర వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారిపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు,

ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సెలవురోజు కావడంతో సాయంత్రం ఇంటి నుంచి బయటికొచ్చిన నగరవాసులు తడిసి ముద్దయ్యారు. మరికాసేపట్లో హైదరాబాద్ లో మరింత భారీ వర్షం కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## 'మూసీ కంటే రేవంత్ నోరే కంపు'..

### బీఆర్ఎస్ నేతల కౌంటర్



హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వైరాలో జరిగిన రైతు రుణమాఫీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. 'సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. టీవీ ముందు కూర్చున్న రాష్ట్ర ప్రజలు కూడా తలదించుకులే ఉంది. హరీష్ రావు గురించి కూడా ఏదేదో మాట్లాడారు. రుణమాఫీపై హరీష్ రావు ముక్కు నేలకు రాయాలని అన్నారు.

ఇప్పుడు రెండు లక్షల రుణం మాఫీ కాలేదు.. కాబట్టి రేవంత్ రెడ్డి వచ్చి ముక్కు నేలకు రాయాలి. మీరిచ్చిన హామీలపై నిలదీస్తూనే ఉంటాం. హరీష్ రావు పైన కూడా వాడకూడని భాషతో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పేరు తీయకుండా రేవంత్‌రెడ్డికి నిద్ర పట్టదు.

# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్15 భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాల ని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్బంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవార 16 ఆగష్టు 2024

## ఉత్తమ సేవ పథకాలను అందుకున్న మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ హుస్సేన్ బేగ్



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 15:
స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ హుస్సేన్ బేగ్ లకు ఉత్తమ సేవ పథకాల ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా గురువారం ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ హుస్సేన్ బేగ్ లకు అందజేశారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అహ్మద్ షబ్బీర్ అలీ**



ఆదిలాబాద్, ( మన వెలుగు) ఆగస్టు 15 :
జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ఎస్సీ ఎస్టీ బిసి సంక్షేమ శాఖ) అహ్మద్ షబ్బీర్ అలీ జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం లో ముందుండి పరిష్కరిస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలమేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభిం చిందని, ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల్ నుండి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ పాఠశాల నుండి విద్యార్థు లు ప్రదర్శించిన దేశభక్తిని పెంపొందించే సంస్కృత కార్యక్రమా లను తిలకించి చక్కని ప్రదర్శన గావించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ తిలకించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రోత్సాహక బహుమతులు అందుకున్న విద్యార్థినిలు**



రాయికల్, ( మన వెలుగు) ఆగస్టు 15 : రాయికల్ మండలం అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యయూలు మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగజీవుల ఫలితం మనం అనుభవిస్తున్నాం విద్యార్థులలో దేశభక్తి క్రమశిక్షణ కలిగివుండి దేశాన్ని ప్రజాస్వామ్యం నుండి కాపాడాలి యువత విజ్ఞనవంతులై మన దేశాన్ని ప్రపంచములో మొదటి స్థానంలో ఉంచాలి మన దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉంది అని అన్నారు అనంతరం అల్లీపూర్ పాఠశాలలోని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొమ్మకంటి రవికుమార్ తండ్రి జ్ఞాపకార్థం గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన బొమ్మకంటి లహరిక మరియు సంసియా కు ప్రోత్సాహకంగా 10000 పది వేల రూపాయలు బహుకరించారు ఈ ప్రోత్సాహకం ప్రతి సంవత్సరం ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా భౌతిక శాస్త్ర ఉపాద్యాయుడు ఆకుతోట జీవన్ రెడ్డి కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కూడా నగదు బహుమతి అందించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించి,పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**






జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 15 : జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు స్వంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఇప్పుడున్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా కేవలం రూ.500ల కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, జిల్లాలో 2లక్షల 89 వేల 725 కుటుంబాలు లబ్దిపొందుతున్నాయని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, జగిత్యాలలో 1లక్ష 94వేల 73 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ అయ్యాయన్నారు. దేశంలో ఏన్నాడు లేనివిధంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని, జిల్లాలో 58 వేల 852 మంది రైతులకు రూ.375 కోట్ల 57 లక్షల రుణమాఫీ జరిగింద న్నారు. జిల్లాలో విద్యాశాఖ ద్వారా ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 577 అమ్మ ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసి రూ.32కోట్లతో మౌళిక వసతుల కల్పనకు పనులు ప్రారంభించామన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 83 వేల 960 దరఖాస్తులను స్వీకరించామని, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులలో సవరణలు చేయడం జరుగుతుందన్నారు. శాంతి భద్రత పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానం నిలబెట్టామని, జిల్లాలో శాంతిభద్రత విషయంలో రాజీ లేకుండా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకువెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తు జిల్లాలను అన్ని రంగాల్లో ముందు నిలుపుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్జి, అధికారులకు అభినందనలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసపత్రాలను అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా న్యాయమూర్తి నీలిమ, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్. అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లిలో.....

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు షాపింగ్ కాంప్లెక్స్ ల వద్ద వీధి వీధినా చిన్న పెద్ద భేదం లేకుండా గుండెలనుండా దేశభక్తితో మువ్వన్నెల జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీలు పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు భారత మాతాకీ జై అనే నినాదాలతో స్వాతంత్రం కోసం అహర్నిశలు పోరాడి స్వాతంత్రం సిద్ధించడానికి కృషిచేసిన వీరులను తలుస్తూ ఉత్సాహంగా నిర్వహించిన జాతీయ పండుగను జరుపుతున్నారు.

# కుల మతాలకు అతీతంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 15 :
స్వాతంత్రం ఏ ఒక్కరి సొత్తు కాదు మన పూర్వీకులందరూ కలసికట్టుగా పోరాడితే వచ్చింది స్వాతంత్రం అనేది హిందువుది లేదా ముస్లింలది లేదా క్రిస్టియన్ లది కానే కాదు... ప్రతి ఒక్కరి ప్రాణ త్యాగంతో సిద్ధించిన విముక్తి మునపటి రోజులలో ఎలాంటి భేదాలు లేకుండా వరసలతో పిలుచుకుంటూ ఎవరి ఇంటిలో శుభకార్యము జరిగిన ఆశుభ కార్యము జరిగిన గ్రామంలోని అన్ని కులస్తుల వారు మేమున్నాము అని భరోసా ఇచ్చేవారు .కొన్ని అతీత శక్తుల మూలంగా నేడు సమాజంలో ఒకరిని ఒకరు దూషించే పరిస్థితి నెలకొంది మన ముందు తరాల వారు అన్నదమ్ముల వలె కలసి మెలసి కార్యాలను సిద్ధించుకునేవారు వారి యొక్క వారసులమైన మనము కొందరు స్వార్థపరుల పబ్బం గడుపుకోవడానికి కులాల ను.మతాలను.వేరు చేసి ఆడుతున్న నాటకం దీనిని నేటి యువత అందరము కలిసి హిందువుల దసరా.దీపావళి.గణపతి నవరాత్రులు.ముస్లింల రంజాన్.బక్రీద్.క్రిస్టియన్ల గుడ్ ఫ్రైడే.క్రిస్మస్ .లను యువత నాది నాది అనకుండా మనది మనది అంటూ సామరస్యంతో సోదర భావన కలిగి చేసుకోవాలని .హల్ హుదా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినూత్నంగా 15 ఆగస్టు తో ప్రారంభించారు మనము ఈ గడ్డమీదనే పుట్టాము ఈ గడ్డమీదనే పెరగాలి చివరికి ఈ మట్టిలోనే కలిసి పోవాలి సాంప్రదాయాలు వేరైనా మనమంతా ఒకటే తాత్కాలికంగా కొందరు స్వార్థపరులు రెచ్చగొట్టి విభేదాలు సృష్టించాలి అనుకున్న ప్రతిసారి యువత ఆలోచించాలి మొన్నటి వరకు ఒకే స్కూల్లో చదివి.ఒకే వాడలో పెరిగి .వావి వరుసలతో పిలుచుకునే మనం ఎవరో స్వార్థపరుని మాటలు నమ్మి మనకున్న ఆత్మీయ అనుబంధాలను దూరం చేసుకోవద్దు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని నమ్మకంతో హిందూ .ముస్లిం .క్రిస్టియన్ .కలసి, పోరాడి సంపాదిం చుకున్న భారతదేశపు స్వతంత్ర సంగ్రామానికి నిజమైన కానుక మా ద్వారా మొదలు కావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి వాడలో.లేదా గ్రామాల్లో ఒక గుడి.ఒక మసీదు .చర్చి.ఉంటాయి మసీదు మొల్ల.గుడి పూజారి.చర్చి ఫాదర్.వాడ లేక గ్రామాల్లో కల యువతకు దిశా నిర్దేశం చేయాలని ప్రతి ఒక్క పౌరునిలో దేశభక్తిని గ్రామాలపై మక్కువను ఒకరిపై ఒకరికి నేనే అనే అహంకారం నుండి మనమే అనే గౌరవప్రదమైన ఆత్మీయ అభిమానాన్ని చూపాలని హల్ హూదా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశము హిందూ హిందూ భాయ్ భాయ్ ముస్లిం ముస్లిం భాయి భాయి క్రిస్టియన్ క్రిస్టియన్ బ్రదర్ బ్రదర్ అని కాకుండా సారే జహాసే అచ్చా హిందూ సితా హమారా హమారా హమారా అని ప్రతి ఒక్కరు ఐక్యత కోసం పాటుపడాలని శతదా సర్వదా కోరుతూ హల్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజర్ ఎండి సాదుల్లా (గుల్లుబాయి), ముఫ్తి అబుబాకర్, పంతులు మదన్ శర్మ , ఉదయ్ బ్లడ్ ఆర్గనైజర్ మరియు యువత తదితరులు ఉన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 15 :
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం 1947 కు ముందు అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ పేద బడుగు కులమతం వర్ణం భేదం లేకుండా బానిసలుగా కాలం గడుపుతూ బ్రిటీషన్స్ పాలనలో ఎంతోమంది తమ ధన ప్రాణలన్ని కోల్పోయి ఆంగ్ల పాలన విసిగిపోయి ఎంతోమంది స్వాతంత్ర వీరులు వీరోచిక పోరాటంతో భారతదేశానికి స్వాతంత్ర సిద్ధించింది అప్పటినుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైన అనంత ఒక్కటే అనే భావనతో స్వాతంత్రం వచ్చిన రెండు సంవత్సరాలకే ఏబీవీపీ 1949లో ప్రారంభమై జాతీయ పున నిర్మాణమైన ధ్యేయంగా భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు దేశభక్తుడై మనమంతా జీవించాలని నిరంతరం విద్యార్థుల్లో ఎంతోమంది మహనీయుల జీవిత చరిత్ర ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోరుకుంటూ దేశ హితం కోసం, జ్ఞాన శీల ఏకత సాధనలో ప్రతి ఒక్క విద్యార్థి భాగస్వా మ్యం చేస్తుంది. స్వాతంత్ర కోసం ప్రాణాలు కోల్పోయిన ఎంతోమంది మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పనిచేస్తూ నేడు యువత అంటేనే భారతదేశం అంటూ గర్విస్తుంటాం యువత అంతా చెడు అలవాట్లకు బానిస కాకుండా మన యొక్క సామాజిక బాధ్యతను తెలుసుకొని దేశాభివృద్ధిలో జాతీయ పున నిర్మాణంలో భరతమాత సేవ కోసం సమిధలు కావాలని తెలియజేశారు. అలాగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మనమంతా భాగస్వామ్యం కావడం ఎంతో అదృష్టకరమని మరొకసారి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనవాడ నందు,ఎస్.ఎఫ్.డి ఇన్చార్జి కళ్యాణ్, అజయ్,విఘ్నేష్ ,హరీష్,నిఖిల్, సిద్ధార్థ్,కార్తీక్ ,ప్రవీణ్,విశాల్,ప్రవీణ్,పునీత్,మని,శివ వివిధ కళాశాల అధ్యక్షులు పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 15 :
జగిత్యాల పట్టణ మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ముందుగా ఆలయంలో మార్కండేయ స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పద్మశాలి సంఘం అభి వృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, గతంలో సైతం పద్మశాలి సంఘానికి,నవ దుర్గ సేవా సమితికి సైతం నిదులు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి,కౌన్సిలర్ లు క్యాధాసు నవీన్,గుర్రం రాము,దాసరి లావణ్య, ఆల్లె గంగాధర్,జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి చేట్పల్లి సుధాకర్, సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ చిన్న జి అర్, ఉపాధ్యక్షులు బోగ రాజ్ కుమార్ ,జనరల్ సెక్రెటరి గదాసు రాజేందర్, జాయింట్ సెక్రెటరి మనపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, మరియు డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సంబరి కళావతి పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయవాదులు అండగా ఉండాలి

## – సీనియర్ సివిల్ జడ్జ్ కంచే ప్రసాద్



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 15 :
78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కంచె ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మెట్ పల్లి న్యాయవాదుల సంఘం నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన న్యాయవాదులు మరియు న్యాయమూర్తి మరియు కోర్టు సిబ్బంది కి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో జరుగు తున్నటువంటి అనేక కేసులకు సంబంధించినటువంటి బాధితులకు న్యాయవాదులు అండగా ఉండాలని జడ్జి సూచించారు స్వతంత్ర పోరాటంలో కూడా న్యాయవాదుల పాత్ర ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిఫ్ కోర్ట్ మెజిస్ట్రేట్అరుణ్ కుమార్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఉపాధ్యక్షుడు రాంబాబు ఏ జి పి హఫీజ్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## పలు వార్డులను సందర్శించి డెంగ్యూ కేసులపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్



ఆదిలాబాద్, ( మన వెలుగు) ఆగస్టు 15 :
జిల్లా కేంద్రంలోని స్థానిక రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. బ్లడ్ బ్యాంక్, పిల్లల వార్డు, ఫిమేల్ మెడికల్ వార్డ్ ఆర్ ఓ ప్లాంట్, ఐసోలేషన్ వార్డ్, పిడియాట్రిక్, ఐసియు,జనరల్ వార్డ్ , బ్లడ్ టెస్ట్ గది, ప్రతీ వార్డులలో సందర్శించి డెంగ్యూ కేసుల పై ఆరాతీశారు. ప్రతీ వార్డులో ఉన్న పేషంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నాణ్య మైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆస్పత్రిలో డెంగ్యూ కిట్ లు,
ఆర్ డి ఎస్ తగినంత ఉన్నాయా, రోజుకు ఎన్ని టెస్ట్ లు నిర్వహిస్తున్నారు అని ఫార్మసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ ఆస్పత్రి లో ఐసియు వార్డ్,ఫార్మసీ, హాజరు రిజిస్టర్, ఫార్మసీ లో మందుల నిల్వ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.వార్డులను సందర్శించి రోగులను పరామర్శించారు. సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని , ఆసుపత్రి సిబ్బంది వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ప్రతీ రిజిష్టర్ క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, రిమ్స్ డైరెక్టర్ జైవంత్ రాథోడ్ , వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## దేశ సేవకు పునరంకితం కావాలి - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 15 :
జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ గస్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 78 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని తెలంగాణ కల్చర్ అనే అంశంపై పెయింటింగ్ కాంపిటీషన్ పిల్లల కు నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కాంపిటీషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన.స్ఫూర్తికా, శృతిక, నివాన్షి లకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రఘు చంధర్,



ఉమా మహేశ్వర రావు,రంగా రెడ్డి,రవీంద్ర కుమార్, ఏఓ శశికళ , ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ ,రిజర్వు ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కిరణ్ కుమార్ , వేణు, మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం

## - జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

## - క్యాంపు ఆఫీసులో త్రివర్ణ పతాకాని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ








ఆదిలాబాద్, ( మన వెలుగు) ఆగస్టు 15 :
జిల్లా కేంద్రంలో గురువారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు ఆఫీసు నందు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతదేశ –నికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్యాంపు ఆఫీసు లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, బి సురేందర్ రెడ్డి, ప్రకాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్పై అన్వర్ ఉల్ హక్, సీసీ దుర్గం శ్రీనివాస్, సిఐలు ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యంతోనే పారిశుధ్యం సాధ్యం

## పారిశుధ్య పనుల్లో వారిని భాగస్వామ్యం చేయాలి-గ్రామాల స్వరూపం మారాలంటే ప్రజల్లో మార్పు రావాలి

హైదరాబాద్,ఆగస్ట్15 పంచాయితీల్లో పచ్చదనం పారిశుద్యం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్న లక్ష్యం కానరాడంలేదు. గతంలో బిఆర్ఎస్ పాలకులు ప్రచారం చేసినా పెద్దగా జాగలేకుండా పోయింది. ప్రజల భాగస్వామ్యం లేకపోవడం కారణంగా గ్రామాల్లో పారిశుద్యం లోపించి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. దోమలు స్వైర విహారం చేస్తున్నారు. ప్రజలు మంచం పట్టారు. పారిశుధ్యం, పచ్చదనం, తాగునీరు అందరి హక్కుగా ఉండాలి. నిధులు ఖర్చు చేసినా పరిస్థితిలోఓ మాత్రం మార్పు కానరావడం లేదు. ప్రతీ పల్లె పచ్చగా ఉండేందుకు ప్రణాళిక సిద్దం చేసి అమలు చేయాలి.. పల్లె పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మార్పు కనిపించాలి. ప్రతీ పల్లె పచ్చగా పారిశుధ్య లోపం లేకుండా ఉండాలని అందరికీ కనీస మౌలిక సదుపాయాలు అందాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇందుకు అధికారుల సంకల్పం కూడా తోడవ్వాలి. గ్రామాల్లో శ్రమదానాలు చేపట్టాలి. పల్లెల్లో శ్రమదానాలకు యువత ముందుకు వచ్చేలా చేయాలి. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయాలి. గ్రామాల్లో అధికారులు కూడా తరచూ తనిఖీల్లో పాల్గొనాలి. పారిశుధ్యం మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలి. నిత్యం పారిశుధ్యం పనులు చేసే కార్మికులు ఏనాటి నుండో చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వారి జీవితాల్లో మార్పులు తీసుకు రావడంతో పాటు వారి వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యమి వ్వాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులను ప్రతీ గ్రామపంచాయతీలో నియమించాలి. జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా పారిశుధ్యకార్మికులను నియమించుకునే అవకాశలుండాలి. ఒక్కో జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీల్లో 900మం దికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరు కేవలం మేజర్ గ్రామ పంచాయతీలకే పరిమితం అయ్యారు. అయినా వేలాదిమంది తెచ్చి పడేస్తున్న చెత్తా చెదారం పదిమందితో తొలగించడం సాధ్యం కాదు. అందువల్ల అందరూ విధిగా నిబంధనల మేరకు చెత్తను పారేసేలా చేయాలి. అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ఉండేలా ప్రభు త్వం చర్యలు చేపట్టాలి. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. ప్రతీ పల్లె చక్కటి వాతావరణంలో ఉండాలని, తాగునీరు, పచ్చద నం, పారిశుధ్యం అందరి హక్కుగా ఉండాలని కోరుకుంటున్న వేళ ..ప్రజలు కూడా అందుకు సన్నద్దంగా ఉండాలి.

### తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు..

హైదరాబాద్: తెలంగాణలో మూడు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం అక్కడక్కడా కురుస్తుందని పేర్కొంది.